# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 358 పేజీలు - 6 ఆదివారం 17 నవంబర్ 2024


## పదేళ్ల పవర్ ఫార్ములాపై కసరత్తు.. రంగంలోకి పీసీసీ చీఫ్?

**తొలిఅక్షరం/హనుమకొండ, నవంబర్ 16:** పార్టీలో నేతల మధ్య వ్యక్తిగత విభేదాలకు చెక్ పెట్టేందుకు స్వయంగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ రంగంలోకి దిగారు. నేతల మధ్య సమన్వయం చేసేందుకు కార్యచరణ సిద్ధం చేసుకున్నారు. ఉమ్మడి జిల్లాల వారీగా పర్యటిస్తూ ఈ ప్రోగ్రామ్‌ను సక్సెస్ చేయనున్నారు. దీని వలన పార్టీ మరింత బలోపేతం కావడమే కాకుండా, లీడర్ల మధ్య గ్యాప్‌ను తొలగించవచ్చని పీసీసీ చీఫ్ భావిస్తున్నారు. ఇదే అంశంపై తాజాగా పీసీసీ కార్యవర్గం అన్ని జిల్లాల డీసీసీలతో మాట్లాడింది. అందరి అభిప్రాయాలు తీసుకున్న తర్వాత ఉమ్మడి జిల్లాల టూర్లను ఫిక్స్ చేశారు. కరీంనగర్ నుంచి మొదలు పెడతామని పీసీసీ చీఫ్ ఇప్పటికే ప్రకటించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఏడాది సంబురాలలో భాగస్వామ్యం అవుతూనే, పార్టీ రివ్యూలు కూడా చేయనున్నారు.




● ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే, అజిత్ పవార్ లు కాలరాసారు ● తెలంగాణ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసింది ● మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం ● ఏడాది కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం ● మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి

## శిండే.. అజిత్ పవార్‌లు గుజరాత్ గులాంలుగా మారారు

**తొలిఅక్షరం/చంద్రాపూర్,నవంబర్ 16:** శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర చంద్రాపూర్ నియోజకవర్గం గుగ్గూస్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు. ?మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. ఏడాది కాలంలో తెలంగాణలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చామని క్లారిటీ ఇచ్చారు. ఈ దేశంలో గుజరాత్ సహా ఏ రాష్ట్రంలోనూ ఏడాది కాలంలో 50 వేల ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. మహారాష్ట్రలో ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే అజిత్ పవార్ కాలరాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రాపూర్ లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ పడ్ వేకర్ ను 50 వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ ప్రవీణ్ ను గెలిపిస్తే మీకు ఇక్కడ ఒక అన్న ఉంటారు హైదరాబాద్ లో మరో అన్నగా నేను ఉంటా అన్నారు.

వివరాలు 2లో



● ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉంటుంది ● ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి మా నినాదం ● భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యం ● హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ ● ఉగ్రవాదులు భారత్‌ను భయ పెట్టలేరు ● పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరిన ప్రధాని

## బాజాపా ప్రభుత్వంలో అభివృద్ధికి ప్రాధాన్యత

**తొలిఅక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 16:** ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరారు. ఉగ్రవాదులు తమ ఇళ్లలో కూడా సురక్షితంగా ఉండలేకపోతున్నారన్నారు. భయం భయంగా జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మోడీ అన్నారు. శనివారం హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని ఉగ్రవాదం, అభివృద్ధి, ప్రభుత్వ విధానాలపై కూలంకషంగా చర్చించారు. సదస్సు ప్రాంగణంలో ప్రదర్శించిన 26/11 ముంబయి పేలుళ్ల కథనాలను వీక్షించిన ఆయన ఆ ఘటనపై స్పందించారు. "ఈ రోజు నేను 26/11 దాడికి సంబంధించిన నివేదికలను ఎగ్జిబిషన్‌లో చూశాను. ఆ సమయంలో ఉగ్రవాదం భారతీయులకు పెద్ద ముప్పు. ప్రజలు సురక్షితంగా లేరని భావించారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఇప్పుడు ఉగ్రవాదులు తమ సొంత ప్రదేశాల్లో కూడా సురక్షితంగా లేరు. భయంభయంగా బతుకుతున్నారు. ఇక, వారు మనల్ని భయపెట్టలేరు" అని ఆయన అన్నారు. అనంతరం మోడీ తమ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఎప్పుడూ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉందని

వివరాలు 2లో

## బీఆర్ఎస్ ఒక సామాన్య శక్తి కాదు..



బీఆర్ఎస్‌కు లక్షలాది మంది కార్యకర్తలు

కుల, మతాలకు అతీతంగా బీఆర్ఎస్ పాలన

**తొలిఅక్షరం/హైదరాబాద్, నవంబర్ 16 :** మాజీ సీఎం కేసీఆర్ అంటే ఓ వ్యక్తి కాదని.. ఆయన దేశానికి ఒక దిక్సూలా మారి రాష్ట్రం సాధించిన విషయం అందరికీ తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీకి పల్లెల్లో, పట్టణాల్లో లక్షలాది మంది కార్యకర్తలు ఉన్నారని కేటీఆర్ తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. మీ అందరికీ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు తెలుసు. ఏ జరుగుతోందో మీకు తెలుసు. మీకు ఒక్క విషయం ప్రత్యేకంగా గుర్తు చేస్తున్నాను. రాష్ట్ర ఏర్పడిన సమయంలో హైదరాబాద్‌లో ముఖ్యంగా రాజేంద్ర నగర్‌తో పాటు పలు నియోజకవర్గాల్లో అనుమానాలు ఉండేది. హైదరాబాద్‌కు పెట్టుబడులు రావు.. ఉన్న పెట్టుబడులు తరలిపోతాయి.. అభివృద్ధి కుంటుపడతది.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటది. హిందూ ముస్లింల మధ్య గొడవలు జరుగుతాయని ప్రచారాలు జరుగుతుండేవి. కానీ కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి మన కులంగా, సంక్షేమమే మన మతంగా అందర్నీ కలుపుకొని పోయి సమపాలల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు

వివరాలు 2లో

## నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు..

- రెండు రోజుల పాటు 3 పరీక్షల నిర్వహణ
- రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల ఏర్పాటు
- పరీక్షలకు హాజరుకానున్న 5.36 లక్షల అభ్యర్థులు
- పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు







## ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఈడీ కొరడా

అమిత్ షా, నడ్డా, ఖర్గే, రాహుల్ గాంధీలకు ఈసీ నోటీసులు

## కుటుంబ సమగ్ర సర్వేపై కీలక వాక్యాలు చేసిన మంత్రి పొన్నం....



**తొలిఅక్షరం/హైదరాబాద్, నవంబర్ 16 :** తెలంగాణలో ప్రస్తుతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతున్న విషయం మనకు తెలిసిందే. ఈ సర్వేలో భాగంగా ఎన్యూమరేటర్ లను నియమించారు. వీరు ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి ఆ ఇంట్లో వారందరి విషయాలను అడిగి తెలుసుకుని సర్వే చేస్తున్నారు. ఇకపోతే ఈ సర్వేకు రాష్ట్రవ్యాప్తంగా కాస్త వ్యతిరేకత కూడా వస్తున్న సంగతి తెలిసిందే. కొంతమంది ఈ సర్వే పూర్తి స్థాయిలో సహకరించి ఎన్యూమరేటర్లకు పూర్తి వివరాలను తెలియజేయగా

వివరాలు 2లో

## లగచర్ల ఘటనలో దర్యాప్తు ముమ్మరం

మరో 8 మంది అరెస్ట్.. కలెక్టర్‌కు అదనపు భద్రత



**తొలిఅక్షరం/వికారాబాద్,నవంబర్16:** లగచర్లలో అధికారులపై దాడి కేసు దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు. తాజాగా మరో 8 మందిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. వీరిని పరిగి పోలీసు స్టేషన్‌కు తరలించారు. వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరచనున్నారు. ఈ కేసులో ఇప్పటికే 17 మందిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి చర్లపల్లి జైలులో ఉన్నారు, మిగతా 16 మందిని పరిగి నుంచి సంగారెడ్డి జైలుకు తరలించారు. మరోవైపు లగచర్ల ఘటనపై వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో డీజీ మహేశ్ భగవత్ వివరాలు సేకరిస్తున్నారు. లగచర్లతో పాటు పరిసర గ్రామాల్లో పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. పరారీలో ఉన్నవారి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు.

వివరాలు 2లో

## బాసరలో ఉద్రిక్తత



## శంషాబాద్‌లో విమానానికి బాంబు బెదిరింపు

**తొలిఅక్షరం/హైదరాబాద్, నవంబర్ 16 :** విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ ఆగడం లేదు. తాజాగా బాంబు బెదిరింపులతో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానం అత్యవసరంగా ల్యాండింగ్ అయ్యింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి బ్యాంకాక్‌కు విమానం బయలుదేరింది. అయితే విమానం బయలుదేరిన కాసేపటికే ఓ కాల్ కాలవడంతో ఎమర్జెన్సీగా విమానాన్ని ల్యాండ్ చేశారు. విమానంలో బాంబు ఉందంటూ ఓ అజ్ఞాత వ్యక్తి ఫోన్ చేసి చెప్పడంతో వెంటనే విమానాన్ని తిరిగి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండింగ్ అయ్యింది. విమానంలో ప్రయాణికులను దింపి భద్రతా సిబ్బంది తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో ఎటువంటి బాంబు లేదని నిర్ధారించారు. ఇది ఫేక్ కాల్‌గా అధికారులు తేల్చారు.

## మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం

**- ఐదుగురు విద్యార్థులను సస్పెండ్ చేసిన ప్రిన్సిపల్**

**తొలిఅక్షరం/నల్లగొండ,నవంబర్16:**నల్గొండ జిల్లా మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం రేపింది. జూనియర్లను ర్యాగింగ్ చేసిన ఐదుగురు విద్యార్థులను కాలేజ్ ప్రిన్సిపల్ సస్పెండ్ చేశారు. కాగా, మెడికల్ కాలేజీలో చదువుతోన్న అభినవ్, మనీదీప్, బాలరాజ్, శరత్, నరేష్ తమను ర్యాగింగ్ చేస్తున్నారని కొందరు విద్యార్థులు ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. బాధిత విద్యార్థుల కంప్లైంట్ మేరకు ర్యాగింగ్ ఘటనపై ప్రిన్సిపాల్ విచారణ జరిపారు. అభినవ్, మనీదీప్, బాలరాజ్, శరత్, నరేష్ జూనియర్లపై ర్యాగింగ్?కు పాల్పడ్డట్లు తేలడంతో ఐదుగురిని ప్రిన్సిపల్ కాలేజీ నుండి సస్పెండ్ చేశారు. ర్యాగింగ్ కారణంగా ఐదుగురు విద్యార్థులపై సస్పెండ్ వేటు పడటంతో నల్లగొండ మెడికల్ కాలేజీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బాజాపా ప్రభుత్వంలో అభివృద్ధికి ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. 'ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి' అనేది తమ ప్రభుత్వ స్పష్టమైన లక్ష్యమన్నారు. తాము ప్రజా ప్రయోజనాల దిశలో మాత్రమే పయణిస్తున్నామన్నారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు. భారతదేశాన్ని సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం, భారతీయులు తమ నమ్మకాన్ని అందించారని, ఆ నమ్మకాన్ని పూర్తి చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నామని ఆయన అన్నారు. సోషల్ మీడియా ద్వారా వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారం, పుకార్లను కూడా ఆయన ప్రస్తావించారు.స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో యువతలో రిస్క్ తీసుకునే స్ఫూర్తి కొరవడిందని, అయితే గత 10 ఏళ్లలో ఇది పూర్తిగా మారిపోయిందని ప్రధాని మోడీ తెలిపారు. ప్రస్తుతం భారతదేశంలో 1.25 లక్షలకు పైగా నమోదైన స్టార్టప్‌లు ఉన్నాయని, మన యువత దేశం గర్వించేలా చేయాలని ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన పారిశుధ్యం, ఉపాధి కల్పన పథకాలను కూడా ప్రధాని ప్రస్తావించారు. "మన దేశంలో మరుగుదొడ్లు నిర్మించాలనే ప్రచారం ప్రారంభించబడింది. ఈ పథకం పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంలో మాత్రమే కాకుండా ఉపాధిని సృష్టించడం, ఆర్థిక వ్యవస్థను పెంపొందించడంలో సహాయపడింది. ఈ పథకం గౌరవం, భద్రతను అందిస్తుంది." అని తెలిపారు.

## లగచర్ల ఘటనలో దర్యాప్తు ముమ్మరం

(మొదటి పేజీ తరువాయి)

ఇదిలావుంటే వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి జరిగిన క్రమంలో ఆయనకు భద్రతను పెంచారు. కలెక్టర్‌కు అదనంగా ఇద్దరు ఏఆర్ గన్‌మెన్‌లను పోలీస్ శాఖ కేటాయించింది. ఇండస్ట్రియల్‌కారిడార్ ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై లగచర్లలో దాడి జరిగిన సంగతి తెలిసిందే. వికారాబాద్ జిల్లా దుద్యాల, లగచర్ల, పోలేపల్లిలోని 1,350 ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్‌ఏర్పాటు కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. మొదట ఫార్మా విలేజ్ ఏర్పాటు చేద్దామని అనుకున్నా స్థానికుల నుంచి వ్యతిరేకత రావడంతో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు నిర్ణయించింది. ఇందులో భాగంగానే దుద్యాలలో అధికారులు గ్రామసభ, ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేశారు. తీరా అక్కడికి వెళ్లగానే దాడికి పాల్పడ్డారు.

## ట్రంప్‌ని చంపడానికి ప్రయత్నించబోం

**- అమెరికాకు ఇరాన్ రాయబారి హామీ**

**తొలిఅక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 16:** అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ని చంపే ప్రయత్నం చేయబోమని ఇరాన్ గత నెలలో అమెరికాకు తెలియజేసినట్లు తెలుస్తోంది. అమెరికా అధికారులు ఈ విషయాన్ని వాల్ స్ట్రీట్ జర్నల్‌తో పంచుకన్నారు. అక్టోబర్ 14న ఇరాన్ ఈ మేరకు అమెరికకు హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ట్రంప్‌కి వ్యతిరేకంగా ఏదైనా బెదిరింపులు యూఎస్ జాతీయ భద్రతకు సంబంధించిన అత్యున్నత ఆందోళన అని బైడెన్ ప్రభుత్వం ఇరాన్‌కి స్పష్టం చేసిందని, అలాంటి ఏ చర్యనైనా యుద్ధ చర్యగా పరిగణిస్తామని యూఎస్ అధికారులు తెలిపారు. 2020లో డ్రోన్ దాడికి ఆదేశాలు ఇవ్వడం ద్వారా ట్రంప్ నేరం చేశారని ఇరాన్ ఆరోపిస్తోంది. ట్రంప్ హయాంలో ఇరాన్ అత్యంత శక్తివంతమైన మిలిటరీ కమాండర్ జనరల్ ఖాసిమ్ సులేమాని చంపబడ్డాడు. అయితే, ఇరాన్ మాత్రం ట్రంప్‌ని లక్ష్యంగా చేసుకునే ఉద్దేశం తమకు లేదని చెప్పినట్లు తెలుస్తోంది. బదులుగా ఇరాన్ చట్టపరమైన మార్గాల ద్వారా సులేమానీ హత్యకు న్యాయం కోరుతున్నట్లు పేర్కొంది.

# శిండే.. అజిత్ పవార్‌లు గుజరాత్ గులాంలుగా మారారు

(మొదటి పేజీ తరువాయి)

ఇక రేపు ఇక రెండోరోజు ఆదివారం ఉదయం నాగ్‌పూర్ నుంచి నాందేడ్ చేరుకుంటారు. నయగావ్, భోకర్??, షోలాపూర్? నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ప్రచారం అనంతరం అక్కడి నుంచి మళ్లీ హైదరాబాద్ కు తిరిగి రానున్నట్లు తెలుస్తుంది. ఈ నెల 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి మధ్య హోరాహోరీ పోరు సాగుతోంది. ఈ నేపథ్యంలో అధికార ఎన్డీయే కూటమి, విపక్ష ఇండియా కూటమి గెలుపు కోసం శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. కాంగ్రెస్ తరఫున ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితరులు ప్రచారం చేస్తున్నారు. ఎన్డీయే కూటమి తరఫున ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రచారం చేస్తున్నారు. తెలుగువారు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌కు చెందిన రాష్ట్ర మంత్రులు, ఎంపీలు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎన్డీయే నుంచి కేంద్రమంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రచారంలో సందడి చేశారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే ముంబైలో బీజేపీ నేతలు తమ మిత్రపక్షం ఏపీ సీఎం చంద్రబాబు బాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను ప్రచారానికి ఆహ్వానించారు. ఈనేపథ్యంలో నేడు పవన్ కళ్యాణ్ ప్రచారం చేపట్టారు.

## బీఆర్ఎస్ ఒక సామాన్య శక్తి కాదు..

(మొదటి పేజీ తరువాయి)

అందించారు. ఆ విధంగా పదేండ్లు నాటి సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని పరిపాలించారు. దీంతో అన్ని రంగాల్లో తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఎమ్మెల్యేలు పార్టీని వదిలిపెట్టిపోయినా.. పదవుల కోసం పోయినా మేం మాత్రం మీతో ఉంటామని పార్టీని వదిలిపెట్టకుండా ఉన్న గులాబీ సైనికులకు శిరసు వంచి నమస్కరిస్తున్నాను. కష్టాలు అందరికి వస్తాయి. గెలుపోటములు కొత్తకాదు. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు ఆయన వెంట పిడికెడు మంది ఉండే. ఇవాళ లక్షలాది కార్యకర్తలు ఉన్నారు. పల్లె పట్టణాల్లో బీఆర్ఎస్ పార్టీ విస్తరించింది. కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు. కొందరు పిచ్చి కలలు కంటున్నారు. కేసీఆర్, బీఆర్ఎస్‌ను ఫినిష్ చేస్తా అని రేవంత్ రెడ్డి అంటున్నారు. నీలాగా ఈ 24 ఏండ్లలో చాలా మంది ప్రగ్భలాలు పలికారు.. పిచ్చి ప్రేలాపనలు చేశారు. కేసీఆర్‌ను ఫినిష్ చేస్తా అన్నవారే ఫినిష్ అయ్యారు. చరిత్రలోకి తొంగి చూడాలని రేవంత్‌ను కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కేసీఆర్ నడుం బిగించకపోతే ఇవాళ సీఎంగా రేవంత్ ఉంటుండేనా అని ఆలోచించాలి. అధికారం, పదవులు తాత్కాలికం. కానీ ప్రజల గుండెల్లో స్థానం శాశ్వతంగా ఉంటుంది. అది కేసీఆర్‌కు మాత్రమే సొంతమనే మాట విజ్ఞప్తి చేస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.

# నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు..

- రెండు రోజుల పాటు 3 పరీక్షల నిర్వహణ
- రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల ఏర్పాటు
- పరీక్షలకు హాజరుకానున్న 5.36 లక్షల అభ్యర్థులు
- పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు




**తొలిఅక్షరం/హైదరాబాద్, నవంబర్ 16 :**రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో గ్రూప్-3 పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నెల 17, 18 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఏర్పాట్లు పూర్తి చేసింది. మొదటి రోజు రెండు పరీక్షలు, రెండో రోజు ఒక పరీక్షలు నిర్వహిస్తారు. 17న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. పేపర్-3 పరీక్ష 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో జరిగే గ్రూప్-3 పరీక్షలకు 5.36 లక్షల మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇప్పటికే 80 శాతం మంది విద్యార్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని టీజీపీఎస్సీ తెలిపింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం 1,388 గ్రూప్-3 పోస్టుల భర్తీకి డిసెంబర్ 2022లో నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-3 పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు అప్పగించింది. పరీక్షా కేంద్రాలను స్వయంగా తనిఖీ చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిని టీజీపీఎస్సీ కార్యాలయానికి అనుసంధానం చేసి నేరుగా పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నారు. గ్రూప్-3 అభ్యర్థులను పరీక్ష సమయానికి గంటన్నర ముందుగా పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. పరీక్షా కేంద్రానికి కనీసం గంట ముందుగా చేరుకోవాలని టీజీపీఎస్సీ సూచించింది. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే సెంటర్ల గేట్లను మూసివేస్తామని.. నిమిషం ఆలస్యమైనా అనుమతించమని స్పష్టం చేశారు. ఉద్యోగాల తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లు మరియు ప్రశ్నపత్రాలను భద్రంగా ఉంచుకోవాలని TGPSC సూచించింది. డూప్లికేట్ హాల్ టిక్కెట్లు జారీ చేయబడవు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఈడీ కొరడా

- అమిత్ షా, నడ్డా, ఖర్గే, రాహుల్ గాంధీలకు ఈసీ నోటీసులు




**తొలిఅక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 16:** బీజేపీ, కాంగ్రెస్ పార్టీల స్టార్ క్యాంపెయినర్లు అయిన అమిత్ షా, రాహుల్ గాంధీలు చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని ఎన్నికల సంఘం శనివారం నోటీసులు జారీ చేసింది. ఇద్దరు చేసిన వ్యాఖ్యలు ఎన్నికల కోడ్‌ని ఉల్లంఘిస్తున్నాయని ఆరోపించింది. బీజేపీ, కాంగ్రెస్ జాతీయాధ్యక్షులు జేపీ నడ్డా, మల్లికార్జున ఖర్గే మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికలకు రెండు రోజుల ముందు, సోమవారం లోగా తమ రెస్పాన్స్ తెలియజేయాలని ఆదేశించింది.నవంబర్ 06న ముంబైలో జరిగిన ఒక సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ%ెూ% "మహారాష్ట్ర నుంచి అవకాశాలను, పెట్టుబడులను ఇతర రాష్ట్రాలకు దోచిపెట్టారు" అని అన్నారు. రాహుల్ గాంధీ తప్పుడు ఆరోపణలు చేశారని ఈసీకి బీజేపీ ఫిర్యాదు చేసింది. " రాహుల్ గాంధీ తన ప్రకటనతో మహారాష్ట్ర యువతను రెచ్చగొడుతున్నారు. ఇది జాతి ఐక్యత, సమగ్రతకు ప్రమాదకరం. ఆయన ప్రసంగం అబద్ధాలతో నిండి ఉంది. మహారాష్ట్ర గుజరాత్, ఇతర రాష్ట్రాల ప్రజల మధ్య విభేదాలు, శత్రుత్వం సృష్టించేందుకు ప్రయత్నించారు." అని నవంబర్ 11న ఈసీ ఎదుట బీజేపీ కంప్లైంట్ చేసింది. నవంబర్ 12న జార?ండ్ ధన్‌బాద్‌లో అమిత్ షా మాట్లాడుతూ%ెూ% కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు విభజన, దురుద్దేశపూరిత ప్రకటనలు చేస్తోందని ఆరోపించారు. " అమిత్ షా తన ప్రసంగంలో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు, దేశంలో తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను తొలగించాలని యోచిస్తోందని ఆరోపించారు. " ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నవంబర్ 13న కాంగ్రెస్ ఈసీకి ఫిర్యాదు చేసింది.

# బాసరలో ఉద్రిక్తత



**తొలిఅక్షరం/బాసర, నవంబర్ 16:** విద్యార్థులకు ఫీజు బకాయిలు, పెండింగ్ స్కాలర్ షిప్స్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు రోడ్డెక్కారు. బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మహా ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం ఫీజు బకాయిలు, స్కాలర్‌షిప్స్ చెల్లించక పోవడంతో విద్యార్థుల చదువులు గాలిలో దీపంలా మారాయని విద్యార్థి సంఘం నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం బిసి విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో ఇసిఐఎల్ వద్ద భారీ ప్రదర్శన నిర్వహించారు. వేలాది మంది విద్యార్థులు పాల్గొన్న ఈ మహా ర్యాలీలో జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య పాల్గొని నిరసన ప్రదర్శనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 16 లక్షల 75 వేల మంది విద్యార్థుల ఫీజులు చెల్లించాల్సి ఉందని అన్నారు. కాంట్రాక్టర్ల బిల్లులు వేలకోట్లు చెల్లిస్తున్న ప్రభుత్వం వందల కోట్లు ఉన్న - విద్యార్థుల స్కాలర్షిప్ బిల్లులు ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు.మూడు సంవత్సరాలుగా విద్యార్థుల స్కాలర్షిప్ బిల్లులు చెల్లించడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11నెలలు గడుస్తున్నా ఒక్క రూపాయి స్కాలర్ షిప్ లకు కూడా నిధుల్విలేదని విమర్శించారు. గత నాలుగు నెలలుగా విద్యార్థులు రోడ్లమీద వచ్చి ఉద్యమాలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆర్థిక శాఖ మంత్రికి కాంట్రాక్టర్లు అంటే చాలా ప్రేమ ఉంది. కానీ విద్యార్థులంటే పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకపోతే తీవ్రంగా తిరుగుబాటు జరుగుతుందని హెచ్చరించారు. గతంలో స్కాలర్ షిప్ లు, ఫీజుల బకాయిలు చెల్లించాలని కాలేజీ యాజమాన్యాలు నాలుగు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా కాలేజీ బంద్ చేస్తే విద్యార్థుల చదువు దెబ్బ తింటుందని కాలేజీ యాజమాన్యాలకు నచ్చజెప్పి పునః ప్రారంభ చేసామని, కాని ప్రభుత్వానికి బుద్ధి రాలేదని దుయ్యబట్టారు. ఇప్పుడు అన్ని విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు కలిపి నిరవధికంగా బంద్ చేస్తామని ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో గత 11 నెలల కాలంలో ప్రభుత్వం తెచ్చిన అప్పులు 80 వేల కోట్లైతే ఆదాయం లక్ష కోట్లని, ఇందులో కాంట్రాక్టర్లకు ఎంత చెల్లించారు? ఇతర బిల్లులు ఎన్ని చెల్లించారో శ్వేతపత్రం విడుదల చేయాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. స్కాలర్ షిప్‌లు, ఫీజుల బకాయిలు రూ. 4వేల కోట్లు తక్షణమే చెల్లించాలని కోరారు. కాలేజీ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్పులు స.రానికి రూ. 5500 చెల్లిస్తే అవి ఎక్కడ సరిపోతాయని కృష్ణయ్య ప్రశ్నించారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో సంవత్సరానికి రూ. 20వేలు, కర్ణాటక రాష్ట్రంలో 15వేలు స్కాలర్‌షిప్ ఇస్తున్నారని తెలిపారు. డిగ్రీలు చదువుకుంటున్న విద్యార్థులకు స్కాలంా్షిప్ 20 వేలకు పెంచాలని వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కుటుంబ సమగ్ర సర్వేపై కీలక వాక్యాలు చేసిన మంత్రి పొన్నం....

(మొదటి పేజీ తరువాయి)

మరికొందరు మాత్రం మా వ్యక్తిగత విషయాలు మీకెందుకు తెలియచేయాలి అంటే ప్రశ్నిస్తున్నారు.ఇలా పూర్తి వివరాలను తెలియజేయకపోవడమే కాకుండా తమ ఇంట్లో కారు లేదా కరెంట్ బిల్లు అధికంగా వచ్చిన ఫ్రిడ్జ్ కూలర్లు వంటివి ఉంటే ప్రభుత్వ పథకాలు రాకుండా చేస్తారని అందులో భాగంగానే ఈ సర్వే అంటూ కొంతమంది ఈ సర్వేపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ఇలా సమగ్ర కుటుంబ సర్వే గురించి వస్తున్నటువంటి ఈ తప్పుడు వార్తలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ క్లారిటీ ఇచ్చారు.తెలంగాణలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే ఒక చారిత్రాత్మకమైన సర్వే అని తెలిపారు. ఈ సర్వే కారణంగా ప్రతి ఒక్కరు కూడా వారి పూర్తి వివరాలను తెలియజేయాల్సి ఉంటుందని అయితే ఈ విషయాలన్నింటిని కూడా చాలా గోప్యయంగా ఉంచుతామని తెలిపారు. తమకు సమాచారం ఇవ్వటం వల్ల ప్రభుత్వం నుంచి వచ్చే ఏ ఒక్క పథకం కూడా ఆగిపోదు వీలైతే మరిన్ని పథకాలు రావడానికి కూడా అవకాశం ఉంటుందని వెల్లడించారు.ఈ సర్వేకు ఎలాంటి రాజకీయాలతో పనిలేదు ఈ సర్వే విషయంపై కేబినెట్ ఆమోదం వచ్చిన తర్వాతనే సర్వే చేయడం ప్రారంభించామని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా ఇంటింటికి వచ్చిన ఎన్యూమరేటర్ల పట్ల దుర్భాషలాడిన లేదా వారిపై దాడి జరిగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం హెచ్చరించారు. ఇక చాలామంది బ్యాంక్ ఖాతా గురించి అడిగితే చెప్పడం లేదని మేము బ్యాంక్ డీటెయిల్స్ ఎక్కడ తీసుకోలేదని కేవలం బ్యాంక్ ఖాతా ఉందా లేదా అని మాత్రమే అడుగుతున్నట్టు ప్రభాకర్ తెలిపారు. ఈ సర్వే పట్ల సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న వారిపై తప్పనిసరి చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# ఫోన్‌ట్యాపింగ్ కేసు దర్యాప్తు వేగవంతం

**విచారణకు హాజరైన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



**తొలిఅక్షరం/హైదరాబాద్, నవంబర్ 16 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విచారణకు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఏసీపీ ఆయన్ను విచారిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయనకు ఇటీవల పోలీసులు నోటీసులు అందజేశారు. ఇప్పటికే ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను పోలీసులు విచారించారు. ఇప్పటికే అరెస్ట్ అయిన నలుగురి చరవాణులను పోలీసులు విశ్లేషించారు. నిందితుల చరవాణుల్లో కాల్ డేటా ఆధారంగా రాజకీయ నేతలకు నోటీసులు ఇస్తున్నారు. జైపాల్ యాదవ్ స్టేట్‌మెంట్‌ను పోలీసులు

# గ్రూప్-3 పరీక్షలు పకడ్బందీగా పరీక్ష కేంద్రాలను పరిశీలించిన తొర్రూర్ డిఎస్పీ కృష్ణ కిషోర్

**• మొత్తం 8 సెంటర్లు...3364 అభ్యర్థులు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 16:** ఈ నెల 17,18వ తేదీలలో జరుగనున్న గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా అందించే విధంగా ఏర్పాట్లను తొర్రూరు డిఎస్పీ కృష్ణ కిషోర్ ,సిఐ జగదీష్ ఎస్సై ఉపేందర్ పర్యవేక్షించారు.శనివారం తొర్రూరు సర్కిల్ లో ఉన్న 8 పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.ఈ సంధర్భంగా డిఎస్పీ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ గ్రూప్-3 పరీక్షలు జాగ్రతగా నిర్వహించాలన్నారు.తొర్రూరు సర్కిల్ లో 8 పరీక్ష కేంద్రాల్లో 3364 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతారు.అదేవిధంగా చీఫ్ సూపరింటెండెంట్లు ప్రతి సెంటర్ ను విజిట్ చేసి పరీక్ష సెంటర్ లలో సీసీ కెమెరాలు, అవసరమైన పర్నిచర్, లైట్స్, టైయిూలెట్స్, డ్రింకింగ్ వాటర్ ఏర్పాట్లతో పాటు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు.రేపు 17న ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 3.00 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండ్ సెషన్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఆ మరుసటి రోజైన 18వ తేదీన మధ్యాహ్నం సెషన్ లో పరీక్ష ఉంటుందని వివరించారు. బయోమెట్రిక్ విధానం ద్వారా వేలిముద్రల సేకరణ ప్రక్రియ చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే కేంద్రాలకు చేరుకునేలా చూడాలన్నారు. ఉదయం పరీక్షకు సంబంధించి 9.30 గంటల వరకే పరీక్షా కేంద్రంలోనికి వెళ్లేందుకు అనుమతించడం జరుగుతుందని, మధ్యాహ్నం పరీక్షకు సంబంధించి 2.30 తరువాత ఎవరినీ లోనికి అనుమతించకూడదని స్పష్టం చేశారు. చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తీసుకువెళ్లేందుకు అనుమతి లేదని, ఈ మేరకు ప్రతి కేంద్రం వద్ద క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సూచించారు. సిఐ జగదీష్,ఎస్సై ఉపేందర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మానవత దృక్పథంతో గంగరబోయిన రఘు ఇంస్టాగ్రామ్ ఆధ్వర్యంలో వీల్ చైర్ అందజేత



**తొలి అక్షరం/కురవీ, నవంబర్ 17:** లక్ష్మీపురం ( బి )గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఎలాంటి ఆధారం లేని మంచానికి పరిమితమైన కంది చంద్రమ్మ కు జీవనాధారం లేకుండా దిక్కుతోచని స్థితిలో జీవిస్తున్నది ఆమెకు ఇద్దరు కుమారులు ఇటీవల రోజుల్లో ఆమె చిన్న కుమారుడైన కంది సుధాకర్ అకాల మరణం చెందాడు దీనితో దిక్కుతోచని స్థితిలో ఆమె జీవన కొనసాగిస్తుంది ఇట్టి విషయాన్ని మా గ్రామానికి చెందిన కొంతమంది రఘు గారిని సంప్రదించి ఆమె పరిస్థితి వివరించగా చలించిపోయి మానవత దృక్పథంతో ఆలోచించి కచ్చితంగా వారికి సహకరిస్తానని హామీ ఇచ్చాడు. హామీ ఇచ్చిన ప్రకారం మంచానికే పరిమితమైన చంద్రమ్మ దగ్గరకు స్వయంగా గ్రామానికి విచ్చేసి వారికి వీల్ చైర్ మరియు వారి చిన్న కుమారుడి పెద్దకర్మకు 25 కేజీల బియ్యాన్ని అందజేయడం జరిగింది. కంది చంద్రమ్మ కనీసం ఉంటానికి ఇల్లు లేదు ఒకరి సహకరం ఉంటేని తిరుగుతుంది, తినిపిస్తే తింటుంది , అలాంటి జీవచ్చం లెక్క జీవిస్తుంది. అలాంటి జీవిస్తున్న చంద్రమ్మ కు కొడుకే జీవనదారం.

# ఘనంగా రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు..



**తొలి అక్షరం/నెల్లికుదురు,నవంబర్ 16:** అభి మానమనేది గుండెల్లో ఉండాలంటారు,అభిమానమే మనిషిని ఉన్నత శిఖరాల వైపు నడిపిస్తుంది అనడానికి అభిమానుల మధ్య తన పుట్టిన రోజు జరుపుకొన్న నాయకుడు మృదు స్వభావి నిగర్వి స్నేహ శీలి,ఆయనే నెల్లికుదురు మండలం రామన్న గూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాసం విజయ తనయుడు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసం రంజిత్ రెడ్డి,శుక్రవారం మండల కేంద్రములోని అమూల్య గార్డెన్ లోఅభిమానులు కార్యకర్తల మద్య జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు పూల మాలలు దుశ్శాలువలతో అభిమానులు ఘనంగా సన్మానించారు. మిఠాయిలు పంపిణీ చేసి తమ అభిమాన చాటుకున్నారు. .గత మూడు దశాబ్దాల నుండి గ్రామ మండలలోనీ ఆయన కుటుంబం చేసిన సేవలు,ప్రతి ఒక కార్యకర్త గుండెలో అభిమానం ను రంజిత రెడ్డి సంపాదించుకున్నారు,ప్రజా నాయకునిగా ప్రజా సేవకుడిగా పనిచేశారని, ఈమండల అభివృద్ధి కోసం పదవి ఉన్న లేకున్నా కృషి చేసిన వ్యక్తిగా "రంజిత్ అన్న" గా ప్రతి కార్యకర్త కు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలే తమ సమస్యలుగా సేవలందించారు.అందులకే వేలాది అభిమానుల్ని సంపాదించుకున్న రాజకీయ నాయకునిగా,జన్మదిన వేడుకలకు తరలి రావడం" ప్రజా సేవకు పదవి అడ్డురాదనేది" రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఓ వేదికగా నిలిచిందని అభిమానులు నాయకులు ఈ సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భూక్యా బాలాజీ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,జిల్లా మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని సత్యాపాల్ రెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్.జిల్లా మండల నాయకులు కుమ్మరి కుంట్ల మౌనేందర్,పాశం వీరన్న, పెరుమాండ్ల మురళి, రావుల సతీష్, ఇట్ట దేవేందర్ రెడ్డి, రామారావు, బొమ్మెర అశోక్, మాధరి ప్రశాంత్, దాసరి ప్రకాష్, సతీష్, కురివిశెట్టి వెంకన్న, చీకటి జగదీష్ , యాకూబ్ రెడ్డి కనకం సతీష్, దేవేందర్, పెరుమాళ్ళ వెంకన్న, పీర్నాక సుధాకర్, మద్ది రాజేష్, పులి వెంకన్న, గుండ్లపల్లి యాకయ్య ఇట్టే దేవేందర్ రెడ్డి, బొమ్మెర అశోక్, రాజు, నరేందర్, కొప్పు శ్రీను, గంకిడి ఎల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి..

**• పది నెలలుగా విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు**

**• విద్యాశాఖ మంత్రినీ వెంటనే నియమించాలి**

**• టి.ఎస్.ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు జేరిపోతుల వంశీ కృష్ణ**




**తొలిఅక్షరం/నర్సంపేట నవంబర్ 16:** నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కో-ఎడ్యుకేషన్ లోనిర్వహించిన నిరసన కార్యక్రమంలో టి ఎస్ ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు జరిపోతుల వంశీ కృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియింబర్స్ మెంట్,మరియు స్కాలర్ షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని గత మూడేళ్లుగా6,500 కోట్ల ఫీజు రియింబర్స్ మెంట్ మరియు గత ఆరేళ్లుగా సుమారు 8 వేల కోట్ల ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు గత ప్రభుత్వం వలే ప్రస్తుత ప్రభుత్వం కూడా విద్యా రంగాన్ని పట్టించుకోకుండా నిర్వీర్యం చేస్తుందన్నా రు.రుణ మాఫీ బకాయిలు చెల్లించిన ప్రభుత్వం విద్యార్థుల బకాయిలు ఎందుకు విడుదల చేయడం లేదన్నారు.పది నెలలుగా విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటన్నారు.హైడ్రా కోసం వందల కోట్లు కేటాయించే ప్రభుత్వం విద్యార్థుల కోసం ఎందుకు కేటాయించడం లేదని నిలదీశారు.ఫీజు రియింబర్స్ మెంట్ రాకపోవడం వల్ల యాజమాన్యం విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేయాల్సి వస్తుందని,దాని వల్ల పేద విద్యార్థుల చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఫీజు బకాయిలు విడుదల చేసి,విద్యాశాఖమంత్రిని నియమించక పోతే టి.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో,టిఎస్ఎఫ్.నాయకులుకోటరమేష్ ,ఎద్దురాహుల్,శివ,మహేష్ ,నిఖిల్,చరణ్ ముకేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యపు కొనుగోలుపై ప్రభుత్వ అధికారులు, మిల్లర్లతో ఎమ్మెల్యే దొంతి సమీక్ష సమావేశం

**• పంట పూర్తిగా పండిన తర్వాతే కోయాలి**

**• తాలు,తరుగు,పేరిట రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు**

**• అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి**



**తొలిఅక్షరం/నర్సంపేట, నవంబర్16:** నర్సంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు పై అధికారులకు మరియు మిల్లర్లతో నర్సంపేట ఎమ్మెల్యే సమీక్ష సమావేశాలను నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ..రైతులు తొందరపడి వరి పంట కోయకూడదని పూర్తిగా పండిన తర్వాతే పంటను కోయాలని సూచించారు. అదేవిధంగా రైతులనుంచి ధాన్యం కొనుగోలు చేసే సమయంలో తరుగు,తాల్ పేర్లతో మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని అధికారుల పర్యవేక్షణ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహకరించాలని కోరారు అలాగే, మిల్లర్లు, ఐకెపి,సెంటర్లు రైతులకు కావలసిన సౌక ర్యాలు కల్పించి ధాన్యం కొనుగోలు సందర్భంలో పూర్తిగా సహకారాన్ని అందించాలని తెలియజేశారు.

# సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీకి జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, కమిటీ సభ్యుల రాజీనామా..




**తొలిఅక్షరం/నర్సంపేట, నవంబర్ 16:** సమాచార పరిరక్షణ హక్కు చట్ట కమిటీ సభ్యులు చంటి ముదిరాజ్ (జాతీయ ప్రధాన కార్యదర్శి),సూర స్రవంతి (రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు),మల్లం వెంకటేశం (రాష్ట్ర ప్రధాన కార్యదర్శి),గుండెల రాయుడు,(రాష్ట్ర కార్యదర్శి),సాధబోయి న.రాజు,(వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు),అంతటి అజయ్ కుమార్(రంగారెడ్డి జిల్లా కార్యదర్శి), దయ్యాల ప్రణయ్ కుమార్(కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్),దాదాపు గత రెండు సంవత్సరాలుగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీల కొన సాగుతున్నామన్నారు అయితే కొన్ని అనివార్య మరియు వ్యక్తిగత కారణాల దృశ్యా వారు సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీని వీడాలని నిర్ణయించు కున్నామన్నారు ఈ సందర్భంగా వారు ఈ రాజీనామా లేఖను పంపు తున్నామన్నారు.సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీలో వారికి ఇప్పటి వరకు సహకరించిన పెద్దలకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో బత్తుల మహేష్ గౌడ్, బొమ్మరగోని ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కులగణనలో "విశ్వబ్రాహ్మణ"కులంను గుర్తించక పోవడం గమనార్హం..!!

**• విశ్వ బ్రహ్మణ సంఘం నాయకులు పత్తిపాక తిరుపతాచారి..**



**తొలి అక్షరం/నెల్లికుదురు,నవంబర్ 16:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణ సర్వేలో విశ్వబ్రాహ్మణ కులంను గుర్తించక పోవడం గమనార్హం మని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పత్తిపాక తిరుపతా చారి ఆందోళన వ్యక్తం చేశారు.శుక్రవారం మండల కేంద్రంలో విలేఖర్లతో మాట్లాడుతూ. చేతివృత్తుల (కమ్మరి ,వడ్రంగి ,ఇత్తడి ,శిల్పి కౌసలి,) అందరిని ఒకే విశ్వబ్రాహ్మణ కులం గా గుర్తించి కులగణలో విశ్వబ్రాహ్మణ కులాన్ని చేర్చాలని ఆయన కోరారు. విశ్వబ్రాహ్మణ కులాన్ని విడదీసి నమోదు చేయడం పట్ల వారికి రిజర్వేషన్, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలను పొందకుండా అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తు తరాలను గుర్తించి, నేటికైనా విశ్వబ్రాహ్మణులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం, సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు.

# కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ వార్షిక మరమ్మతులు



**తొలి అక్షరం/భూపాలపల్లి జిల్లా:** ఘనపురం మండలం కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో రెండవ దశ (1×600 MW)లో 60 రోజుల ఓవర్ హాల్ పనులు ఈ నెల నవంబర్ 15 నుండి డిసెంబర్ 29 వరకు నిర్వహించ బోతున్నారు. సాంకేతిక లోపాలను సవరించటానికి కేటిపిపి ఇంజనీర్లు షెడ్యూలు ప్రకారంగా ప్లాంటుకు అవసరమయ్యే వివిధ నూతన యంత్ర సామాగ్రిని సంబంధిత జెన్కో స్టోర్ ల నుండి సమకూర్చుకొని సిద్ధమయ్యారు.యూనిట్ యొక్క క్యాపిటల్ ఓవరాహల్ తర్వాత తరుచుగా ట్రిప్పింగ్ లను నివారించటానికి అవసరమయ్యే అన్నీ చర్యలను తీసుకోవడానికి సంబంధిత చీఫ్ ఇంజనీర్ ఇంజనీర్లకు ఆదేశాలు జారీ చేశారు.అలాగే ఈ ఓవరహల్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ప్రమాదాలు జరగకుండా సరైన భద్రతా చర్యలను ఖచ్చితంగా అనుసరించేలా ఇంజనీర్లు పకడ్బందీగా వున్నారు.

# రోడ్డు ప్రక్కన చనిపోయి ఉన్న కుక్కను తీస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది



**తొలి అక్షరం/దంతాలపల్లి నవంబర్ 16:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలో గల గవర్నమెంట్ బస్ స్టాండ్ సమీపంలో ఖమ్మం టూ వరంగల్ ప్రధాన జాతీయ రహదారి ప్రక్కన చనిపోయి పడివున్నా కుక్కను తీసి చెత్త వేసే వాహనం లో వేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది.

# పంచాయతీ కార్యదర్శి గుండెపోటుతో మృతి

**- పరామర్శించిన పంచాయతి కార్యదర్శులు**

**తొలి అక్షరం/నరసింహుల పేట నవంబర్ 16:** నర్సింహులపేట మండలం కౌసల్యదేవిపల్లి పంచాయతీ కార్యదర్శి హరిప్రసాద్ గుండెపోటుతో తో మరణించడం వల్ల వారి పార్ధీవదేహాన్ని వరంగల్ MGM హాస్పిటల్ నందు సందర్శించి వారి కుటుంబ సభ్యుల ను పరామర్శించి నివాళులు అర్పించిన MPO K. యాకయ్య. సెంట్రల్ ఫోరమ్ స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ రంజితన్న జిల్లా పంచాయతీ కార్యదర్శులు మండల కార్యదర్శి లు.శివప్రసాద్. తదితరులు పాల్గొన్నారు.





# మాల మాల ఉపకులాల ఉద్యోగులు ఔట్సోర్సింగ్ రిటైర్డ్ కాంట్రాక్టర్స్ లాయర్స్, డాక్టర్లు ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం

- చేసినందుకు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఖమ్మం జిల్లా ఉద్యమ అభినందనలు





**తొలి అక్షరం/తిరుమలాయపాలెం నవంబర్ 16:** మాల మాల ఉప కులాల ఉద్యోగులు ఔట్సోర్సింగ్ రిటైర్ కాంట్రాక్టింగ్ లాయర్స్ డాక్టర్స్ బైక్ ర్యాలీలో పాల్గొన్న మాల మహానాడు నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేసినందుకు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఖమ్మం జిల్లా ఉద్యమ అభినందనలు తెలుపుతున్నది.ఖమ్మం జిల్లా ఖమ్మం నగరంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో ఈరోజు జరిగిన సమీక్ష సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ శుక్రవారం నాడు జరిగిన మాల మాల ఉప కులాల ఉద్యోగుల ఆత్మీయ ఈ సమ్మేళనానికి వచ్చిన తెలంగాణ రాష్ట్రం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్స్. కో -చైర్మన్స్ మరియు శాసనసభ్యులకు ఉద్యమ అభినందనలు తెలియజేసినారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ఖమ్మం జిల్లా యావత్ మాలమహానాడు ఉద్యమకారులకు నాయకులకు కార్యకర్తలకు మరియు వీవిధ గ్రామాల నుండి వచ్చినటువంటి ప్రతి ఒక్క మాల కుటుంబ సభ్యులకు మండల కమిటీల నాయకులకు ఈ కార్యక్రమానికి సపోర్ట్ చేసిన ఉద్యోగస్తులకు లాయర్లకు డాక్టర్లకు రిటైర్యంప్లాయిస్ కి మీడియా మిత్రులకు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రతి ఒక్కరికి మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉద్యమ అభినందనలు తెలియజేస్తున్నది.ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా సలహాదారులు లింగాల రవికుమార్ మోటాపోతుల బాబురావు ముడుసు జాకోబ్ ప్రతాప్ దామల సత్యం ఉమ్మడి జిల్లా కో -కన్వీనర్స్ కొరివి దయానంద్ కొట్టే సుధాకర్ గుమ్మడి కనకరాజు కర్లపూడి చిరంజీవి తురక నాగేశ్వరరావు పేరం మల్లయ్య చింతల రవి గుర్రం మనోజ్ బిందె రమేష్ మెట్టు వెంకటేశ్వర్లు ఎజ్జు ఏలియా కామా ప్రభాకర్ కరాటే వేణు నామ ఏసురత్నం ఎర్ర గంగాధర్ రోడ శివయ్య సుదర్శన్ ఉండేటి కృష్ణ కొట్టే నాగేందర్ రెడ్యా జెట్టి నవీన్ నాగటి గోపాల్ తొగరా రమేష్ మీడియా ఇన్చార్జి పాగా యోనలతోపాటు తదితరులు పాల్గొన్నారు

# కారు డ్రైవర్ల అందరూయూనియన్ బలోపేతానికి కృషి చేయాలి

- యూనియన్ అధ్యక్షులు సుదగాని ఉపేందర్..
- ఘనంగా టీఎస్ సిపిటీయు నాలుగవ వార్షికోత్సవ వేడుకలు....



**తొలి అక్షరం/నెల్లికుదురు,నవంబర్16:** కార్ యూనియన్ డ్రైవర్ల అందరూ యూనియన్ బలోపేతానికి కృషిచేయాలని స్థానిక కార్ యూనియన్ అధ్యక్షులు సుదగాని ఉపేందర్ గౌడ్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని కార్ యూనియన్ అడ్డా వద్దయూనియన్ అధ్యక్షులుఉపేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర క్యాబ్స్ ప్రొటెక్ట్ ట్రేడ్ యూనియన్ నాలుగవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించి,కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం అధ్యక్షులు ఉపేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డ్రైవర్ల సంక్షేమ బోర్డుకై రాష్ట్ర ముఖ్యమంత్రి రవాణా శాఖ మంత్రి కృషి చేయాలని అన్నారు.ప్రతి డ్రైవర్ కుటుంబానికి తెల్లరేషన్ కార్డు, జీవితబీమా, ప్రమాద బీమా,ఇల్లు లేని నిరుపేద డ్రైవర్లకు ఇంటి నిర్మాణం కల్పించాలనికోరారు.ఉచిత బస్సు సర్వీస్ వలన ఆటో డ్రైవర్లు క్యాబ్ డ్రైవర్లు ఈఎంఐలు కట్టలేక కుటుంబ ఆర్థిక భారం భరించలేక ఇబ్బందులుపడుతున్నామని దీనికి ప్రత్యామ్నాయంగా డ్రైవర్లను అదుకోవాలని యూనియన్ తరపున ప్రభుత్వాన్నికోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు గంధసిరి వెంకన్న,ప్రధాన కార్యదర్శి నారెడ్ల ప్రవీణ్,కోశాధికారి గుండెబోయిన అశోక్,సభ్యులు మద్దెల మహేష్, తోట నవీన్, తోటనాగరాజు, గార రమేష్, కనకం రమేష్,దొంతుల పుల్లయ్య, ఎండి మహ్మద్, గంధం వెంకటేష్,సింగరం నాగేంద్రప్రసాద్,గార అనిల్,వరిపెల్లి పూర్ణచందర్ ఆకుల ప్రభాకర్ పాల్గొన్నారు.

# జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా పాత్రికేయ మిత్రులను సన్మానించుకున్న తోటి మిత్రులు



**తొలి అక్షరం/నెక్కొండ, నవంబర్ 16:** భారతదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 16న జాతీయ పత్రిక దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది.1956లో భారత తొలి ప్రెస్ కమిషన్ సిఫారసు మేరకు 1966 నవంబర్ 16న ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం నవంబర్ 16న జాతీయ పత్రికా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలం లో పత్రికా రంగంలో విలేకరులుగా వృత్తిని ఎంచుకొన్న తోటి మిత్రులను నేటి జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో శాలువాలతో సత్కరించి సన్మానించారు.అక్షిత న్యూస్ రిపోర్టర్ నర్సంపేట డివిజన్ ఇంచార్జ్ సింగం అరుణ్,నెక్కొండ మండల ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ బోళ్ల రంజిత్ యాదవ్, ని గౌరవపూర్వకంగా ఆహ్వానించి సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు మాట్లాడుతూ తమతో పాటు కలిసి చదువుకున్న మిత్రులు నేడు పత్రికా రంగంలో విలేకరులుగా పని చేయడం ఆనందంగా ఉందన్నారు. పత్రిక రంగంలో ప్రజా సమస్యలపై గొంతెత్తి నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకొచ్చి ప్రజా సమస్యలను పరిష్కారం చూపే విధంగా అన్ని విధాలుగా ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు సాగాలని రానున్న రోజుల్లో అరుణ్,రంజిత్ లు పత్రికా రంగంలో మంచి గుర్తింపు పొందాలని కోరుకున్నారు. మిత్రులు కందిక ప్రవీణ్, ఈదునూరి హరీష్,బూరుగు రవి, గట్ల వరుణ్,బైరు రజనీకాంత్,దేవులపల్లి రాజు, మోతే విక్కి, ఈదునూరి కృష్ణ, తదితర బాల్య మిత్రులు ఉన్నారు.

# పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

**తొలి అక్షరం/నర్సింహులపేట,నవంబర్16:** మండలంలోని వంతడపల గ్రామ మాజీ సర్పంచ్ ఏల్లు మధుసూదన్ రెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉండడంతో విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని,అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుంభం సుధీర్ రెడ్డి, కొమ్ము కిషన్ రావు,బాలు నాయక్, కోఆప్షన్ నెంబర్ పాష తదితరులు ఉన్నారు.



# సీసీఐ జాతీయ సదస్సుకు శ్రవణ్ కుమార్‌కి ఆహ్వానం



**తొలిఅక్షరం/ నెక్కొండ, నవంబర్ 16:** వరంగల్ జిల్లా నెక్కొండ కేంద్రం నుండి సిసిఐ ఆధ్వర్యంలో ఈనెల 18,19 తేదీలలో రెండు రోజులపాటు నిర్వహించనున్న జాతీయ వినియోగదారుల సదస్సులో పాల్గొనేందుకు వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన వినియోగదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ కు ఆహ్వానం అందింది . కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా( సీసీఐ) ఆధ్వర్యంలో వినియోగదారుల ప్రతినిధుల జాతీయ సదస్సు తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి 53 మంది ప్రతినిధులు తొలి రోజు సమావేశాలలో పాల్గొంటున్నారని,జాతీయ ప్రతినిధుల మండలి సమావేశానికి హాజరు కావాల్సిందిగా సిసిఐ నుండి తనకు తొలిసారి ఆహ్వానం లభించడం సంతోషంగా ఉందని సీసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్ తెలిపారు. తొలి రోజున జాతీయ ప్రతినిధుల మండలి సమావేశం జరుగుతుందని, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు గాను ఏడాది పొడవునా నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి రూట్ మ్యాప్ ఖరారు చేస్తారన్నారు. రెండో రోజు 19వ, తేదీన వినియోగదారుల హక్కులపై జాతీయ సదస్సులో ఆహార కల్తీ లేని ప్రభుత్వ విధానాలు, వివిధ ప్రభుత్వ రంగ సంస్థల భాధ్యతలు ప్రధాన అంశంగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలు, ప్రభుత్వ రంగ సంస్థలైన పౌరసరఫరాల శాఖ, లీగల్ మెట్రాలజి, ఆహార కల్తీ నిరోధక శాఖ, ఐసీడీఎస్,ఆగ్ మార్క్ , ఔషధ నియంత్రణ శాఖ, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ల ముఖ్య పాత్ర లపై సదస్సు జరుగనున్నదని తెలిపారు.

# రైతు దాన్యం కొనుగోలు సెంటర్ల ఓపెనింగ్‌లకు దూరంగా ఎమ్మెల్యే దొంతి



**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 16:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో బి ఆర్ యస్ పార్టీ నెక్కొండ మండల అధ్యక్షులు సంగని సూరయ్య మాట్లాడుతూ కొనుగోలు సెంటర్లు ఓపెనింగ్ కు దూరంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గత కొన్ని రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో కొనుగోలు సెంటర్లు ఓపెనింగ్ లను స్థానిక ఎమ్మెల్యే లు ప్రారంభం చేస్తుంటే, నర్సంపేట నియోజక వర్గంలో మాత్రం ఎమ్మెల్యే కనబడుటలేదు.టీకొట్టులు, టింబర్ డిపోలు ప్రారంభించిండం తెలుసు కానీ.రైతులు పండించిన పంటల కేంద్రాన్ని ప్రారంభించకపోవడం సిగ్గు చేటు అని .అంతేకాకుండా ఏలాంటి ప్రోటోకాల్ లేని వ్యక్తులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించండం అధికార దాహానికి నిదర్శనం అని వారికి అధికారులు వత్తాసు పలకడం ఎంటో అర్దం కావడం లేదు.అధికారులు తస్మాత్ జాగ్రత్త వచ్చేది. మా గవర్నమెంట్ అని వడ్డీ తో సహా తీసుకుంటాం అని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమన్న,మాజీ వైస్ ఎంపీపీ ధోనికెన సారంగపాణి, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు కొణిజేటి బిక్షపతి,మాజీ ఉప సర్పంచ్ వీరభద్రం, రామాలయం మాజీ చైర్మన్ పొడిశెట్టి సత్యం, నాయకులు దాసరి శ్రీనివాస్,తోట సాంబయ్య,వాగ్య నాయక్, లింగ్య, తదితర బి ఆర్ ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## మన పరిసరాలు.. మన బాధ్యత...



**తొలి అక్షరం/నరసింహుల పేట నవంబర్ 16:** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాలమేరకు శనివారం మహబూబాబాద్ జిల్లా పరిధిలో అన్ని పోలీస్ స్టేషన్లలో లోపల మరియు బయట పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చెత్త చేదారం పారావేసి పోలీస్ స్టేషన్ సుందరంగా తీర్చిదిద్దరు. ప్రతీ వారంలో ఒక రోజు లో ఒక గంట పోలీస్ స్టేషన్ సుందరంగా ఉండుటకు పనికి కేటాయించాలని ఎస్పీ అన్నారు. పోలీస్ స్టేషన్లో అధికారులు మరియు సిబ్బంది కలిసి వారి స్టేషన్లో పరిసరాలు శుభ్రపరుచుకున్నారు.

# వరల్డ్ కప్ కరెటే పోటీల్లో అండర్ 17 గోల్డ్ మెడల్ సాధించిన షేక్ నసిర్..



**తొలి అక్షరం/కేసముద్రం నవంబర్ 16:** మహబూబాబాద్ జిల్లా తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ కు చెందిన షేక్ నసిర్ గోవా లో జరిగిన వరల్డ్ కప్ కరాటే చాంపియన్షిప్ లో అండర్ 17 ఇయర్స్ విభాగం లో భారత్ దేశం తరఫున పాల్గొని గోల్డ్ మెడల్ సాధించాడు,ఇతను గోల్డ్ మెడల్ సాధించడం పట్ల స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు హర్షం వ్యక్తం చేసారు, నసీర్ గోల్డ్ సాధించడం తమ మైనారిటీ స్కూల్ కి మరియు మహాబాద్ జిల్లా కే కాక యావత్ తెలంగాణకే గర్వకారణం గా పేర్కొన్నారు, భారత్ కి ప్రాతినిధ్యం వహించి గోల్డ్ ను సాధించిన నసీర్ కు మంచి భవిష్యత్తు ఉందని అతను స్పోర్ట్స్ కోటా లో తప్పక ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించారు. స్కూల్ పి ఈ టి, ఎండి నసీరుద్దీన్ ,కోచ్ మరియు స్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు.

# పిడిఎస్ ఎస్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ





**తొలి అక్షరం/కేసముద్రం నవంబర్,16:** కేసముద్రం మండలం నికి చెందిన బనిశెట్టి విజయ వెంకటేష్ పెళ్లిరోజు పురస్కరించుకొని దుప్పట్ల పంపిణీ శుక్రవారం రాత్రి యాచకులకు నిరుపేదలకు అందజేశారు ఈ కార్యక్రమంలో పసునూరి జాకోబ్ మాట్లాడుతూ పెళ్లిరోజు లు పుట్టినరోజులు పురస్కరించుకొని ఈ విధంగా నిరుపేదలకు యాచకులకు సహాయం చేయడం ఆశీర్వాదకరమని ప్రతి ఒక్కరిని ఈ రీతిగా సేవా కార్యక్రమాలు చేయాలని ఈ యువత ముఖ్యంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని మిమ్మల్ని చూసి మరికొందరు ముందుకు వస్తారని యువతకు పిలుపునిచ్చారు, నిర్వాహకులు బనిశెట్టి విజయ వెంకటేష్ మాట్లాడుతూ దేవుని దయ ప్రజల దీవెనలు మాకు కావాలని భవిష్యత్తు లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.



## బాసర ట్రిబుల్ ఐటీ విద్యార్థుల పట్ల కాంగ్రెస్ రాక్షసత్వంగా వ్యవహరిస్తుంది

● బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం నవంబర్ 16:** గత కేసీఆర్ పాలనకు , ఇప్పుడు రేవంత్ రెడ్డి పాలనకు ఏమీ తేడాలేదు విద్యార్థుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ని ప్రశ్నిస్తున్న ఎబివిపి నాయకులపై పోలీసులు గుండాలలాగా, బాసర ట్రిపుల్ ఐటీ సెక్యూరిటీ సిబ్బంది రౌడీల లాగా దాడి చేయడం దుర్మార్గం. ఆత్మహత్య చేసుకున్న బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థినికి న్యాయం చేయమంటే విచక్షణారహితంగా దాడి చేయిస్తారా ?బాసర ట్రిపుల్ ఐటిలో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది ?విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా ?బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ఎందుకు పరిష్కరించడం లేదు ?విద్యార్థుల పక్షాన ఆందోళన చేస్తున్న ఎబివిపి నాయకులను ఎక్కడికక్కడ అక్రమ అరెస్ట్ లు చేయడం హేయమైన చర్య. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ట్రిపుల్ ఐటీ విద్యార్థి స్వాతి ప్రియ ఆత్మహత్యకు కారణాలపై సమగ్ర విచారణ జరిపి, కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలి. అరెస్ట్ చేసిన ఏబివిపి నాయకులను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలి. ఇంకా జాప్యం చేయకుండా బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు





**తొలి అక్షరం/మహబూబాబాద్, నవంబర్.16:** మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం హైస్కూల్ స్థాయి విద్యార్థిని విద్యార్థులకు దేశాభివృద్ధిలో గ్రంథాలయాల పాత్ర అనే అంశం మీద వ్యాసరచన పోటీలను అదేవిధంగా కళాశాల స్థాయి విద్యార్థిని విద్యార్థులకు నిరుద్యోగం ఉపాధి కల్పన అనే అంశం మీద వ్యాచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, వ్యాసరచన పోటీల ద్వారా విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయడానికి దోహదపడతాయని అన్నారు. విద్యార్థులుగా మీరు ప్రతి రోజు ఒక గంట గ్రంథాలయానికి వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకుంటే భవిష్యత్తులో ఉన్నంత శిఖరాలు అధిరోహించడానికి తోడ్పడుతుంది అన్నారు . మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి, టి శ్రీలత ,లైబ్రేరియన్ జి విజేందర్ సిహెచ్ రవి, రుద్రారపు వీరేందర్, గూడ నరేందర్, బి భూలక్ష్మి, అబ్బ గాని భాస్కర్ ,బి నరేష్ ఎ, శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను బేషరతుగా విడుదల చేయాలి: విసికె, ప్రజాసంఘాల డిమాండ్

**తొలి అక్షరం/హన్మకొండ,16:** కొడంగల్ నియోజకవర్గం లగచర్ల రైతులను బేషరతుగా విడుదల చేయాలని విసికె రాష్ట్ర అధ్యక్షులు డా.జిలుకర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీల కోసం పచ్చటి పొలాలను నాశనం చేయడానికి ఒప్పుకోమని హకీంపేట పోలేపల్లి, లగచర్ల రైతులు గత ఆర్నెల్లుగా పోరాడుతున్నా ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడం వల్లనే జిల్లా కలెక్టర్, ఇతర అధికార యంత్రాంగం మీద ప్రజలు కన్నెర్ర చేశారని ఆయన అన్నాడు. రైతుల పోరాటాన్ని అణచివేయడానికి బిఆర్ఎస్ నాయకుల మీదికి చర్చను మల్లిస్తుందని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ సామాజిక న్యాయం గురించి మాట్లాడుతుంటే, రేవంత్ రెడ్డి అందుకు విరుద్ధంగా పని చేస్తున్నాడని అన్నారు. దళిత, గిరిజనులు, బిసిల భూములు లాక్కోవడం సామాజిక న్యాయమా అని ఆయన ప్రశ్నించాడు. గద్దర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు కోండ్ర నర్సింగరావు మాట్లాడుతూ పటాన్‌చెరు, మేడ్చల్, కుత్బుల్లాపూర్ లాంటి చోట ఇప్పటికే ఫార్మా కంపెనీల వల్ల కాలుష్యం పెరిగి ప్రజల ప్రాణాలు పోతున్నాయని, ఇప్పుడు లగచర్లలో ఫార్మా కంపెనీలు పెట్టి ఎంతమందిని చంపుతారని ప్రశ్నించాడు. ఫారా కంపెనీల ప్రతిపాదనను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని భారత్ బచావో నాయకులు వెంగళ్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతులది ధర్మాగ్రహమని ఆయన అన్నారు. లగచర్ల రైతుల పోరాటం మహత్తరమైనదని డిబిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చుంచు రాజేందర్ అన్నారు. తెలంగాణ రైతాంగం లగచర్ల పోరాటంతో స్ఫూర్తి పొందింది అని ఆయన అన్నారు. మాజీ కార్పోరేటర్ జోరిక రమేష్ మాట్లాడుతూ రైతుల అరెస్టును ఖండించారు. అభివృద్ధి పేరుతో రైతులను భూమికి దూరం చేయొద్దని ఆయన హితువు పలికారు. ఈ కార్యక్రమంలో విసికె వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ దేవేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరిపల్లి ఆనంద్, వరంగల్ జిల్లా అధ్యక్షులు కన్నాల రవి, గద్దర్ విగ్రహ కమిటీ నాయకులు ఎబ్నైజర్ తదితరులు పాల్గొన్నారు.




## మిషనరీల వలనే విద్య వైద్యం సేవలు

● మిషనరీ చర్చిల మీద పన్ను కట్టమని సుప్రీంకోర్టు తీర్పు విచారకరం
● సుప్రీంకోర్టు తీర్పు పునం పరిశీలించాలి
● దళిత క్రైస్తవ హక్కుల పోరాట సమితి ఐక్యత ఆందోళన
● జాతీయ అధ్యక్షులు పేరం మల్లయ్య డిమాండ్



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం నవంబర్ 16:** నవంబర్ 15 ఖమ్మం నగరం దళిత క్రైస్తవుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మల్లయ్య మాట్లాడుతూ పాస్టర్లు ఆదాయపు పన్ను కట్టాల్సిందే కట్టకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోండనీ సుప్రీంకోర్టు షాక్ ఇవ్వడం విచారకరం ఈ పాఠశాలల్లో సేవలు అందించే పాస్టర్లు క్రైస్తవ నన్ ల జీతాలను సేవగా పరిగణించాలని ఎలాంటి పన్నులు వసూలు చేయకూడదని చట్టం చేయాలి అయితే స్వాతంత్రం తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలన్నీ ఈ చట్టం జోలికి పోలేదు మిగిలిన ఉద్యోగుల నుంచి ముక్కు పిండి ఆదాయపు పన్ను కట్టించుకొనే ప్రభుత్వ ఇప్పుడు చర్చిల మిషనరీల జోలికి ఏమాత్రం పోలేదు కానీ 2014 లో అధికారంలోకి వచ్చిన నరేంద్రమోదీ ప్రభుత్వం పాస్టర్లు, నన్ లు కూడా ఇతర ఉద్యోగుల మాదిరిగా ఆదాయపు పన్ను కట్టాలని నోటీసులు ఇవ్వడం దుర్మార్గమైన చర్య దీంతో క్రైస్తవ చర్చిలు ఏకమైన ఫలించక పోవటంతో కోర్టులలో న్యాయపోరాటాలు మొదలుపెట్టాయి కింది కోర్టులు ఆపై జిల్లా కోర్టులు తర్వాత హైకోర్టులు చివరకు సుప్రీంకోర్టు దాకా న్యాయపోరాటం చేశాయిమిషనరీ స్కూల్స్ లో పాస్టర్ లు, నన్ లు చేస్తున్నది సేవ మాత్రమే అని అది ఆధాయం కిందకు రాదంటూ వాదనలు వినిపించాయి చివరగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం అన్యాయం. ప్రదాన న్యాయమూర్తి జస్టిస్ వైవీ చంద్రచూడ్, జస్టిస్ పార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా తో కూడిన ధర్మాసనం పూనం పరిశీలించాలిదేశంలోని కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను క్రైస్తవ చర్చిలకు ఆదాయపు పన్ను చెల్లించాలని అనడం కేంద్ర ప్రభుత్వంలోని నరేంద్ర మోడీ పాత్ర ఎంతైనా ఉందని చెప్పారు దీనిని పునం పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టుకు తెలియజేశారు

## పురుగు మందు తాగి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి..



**తొలి అక్షరం/ నెల్లికుదురు,నవంబర్,16:** పురుగు మందు తాగి చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన నెల్లికుదురు బిమండలం రామోజీ తండా శివారు దుర్గ భవాని తండా చోటుచేసుకుంది.ఎస్సై రమేష్ బాబు కథనం ప్రకారం దుర్గ భవాని తండా కు చెందిన గూగ్లోతు మంగ్యకు ఇద్దరు కొడుకులు,ఉండగా తనకు ఉండబడిన ఆస్తిని ఇద్దరికి సమానంగా పంచడం జరిగిందని,కాగామాకు ఉండబడిన భూమి పై వ్యవసాయ రుణంను బ్యాంకునుండి పొందగా అట్టి ఋణమును తనకు వాట ఇవ్వనందున క్షణికా ఆవేశంతో మనస్తాపంచెంది గుగ్లోతూ దేవేందర్ (40) ఈ నెల 14 వ తారీఖున ఇంట్లో ఉన్న పురుగుమందు తాగి ఇంటి ఆవరంలో ఉన్న గడ్డి వాము వద్ద వాంతులు చేసుకోనుచుండగా కుటుంబ సభ్యులు గమనించడంజరిగిందని,పురుగుమందు తగిన దేవేందర్ పరిస్థితి విషమంగా ఉండటం తో చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్ర వారం రాత్రి మృతి చెందడం జరిగిందన్నారు.మృతుడి భార్య విజయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుఎస్సై వెల్లడించారు.

## అభిమాన నాయకుని జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే" మురళి నాయక్"



**తొలి అక్షరం/ నెల్లికుదురు, నవంబర్ 16:** అభిమానం,ఆత్మీయత అందరికీ ఉండదు,అనేదానికి మన మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ ఉదాహరణ,ప్రతినిత్యం. ప్రభుత్వ కార్యకలాపాలు పాలుపంచుకుంటూ నియోజకవర్గం లో ప్రభుత్వ పరంగా ప్రైవేట్ పరంగా నిర్వహిస్తూ, తీరిక లేకుండా ఉన్నటువంటి ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ తన అభిమాన నాయకుని కోసం జన్మదిన వేడుకల్లో పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు. మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన స్నేహశీలి సహృదయుడు, మృదు సభావి, కాసం రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని పుష్పగుచ్ఛాన్ని అందించి తన అభిమానాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా మురళి నాయక్ మాట్లాడుతూ, రంజిత్ రెడ్డి పదవి ఉన్నా లేకున్నా ప్రజల మనసు గెలుచుకున్న నాయకుడని, ఇలాంటి నాయకుడు కాంగ్రెస్ పార్టీకి అవసరమని, భవిష్యత్తులో రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేసినటువంటి సేవలను గుర్తించి తగిన పదవి కట్టాపెట్టడం జరుగుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు భూక్యా బాలాజీ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, పాశం వీరన్న పెరుమాళ్ళ మురళి రావుల సతీష్ వెంకన్న చీకటి జగదీష్ కనకం సతీష్ దేవేందర్ పీర్నాక సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి




**తొలి అక్షరం/బెల్లంపల్లి:** బెల్లంపల్లి,పట్టణంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు ఎంసిపిఐ నాయకులు సబ్బని రాజేంద్రప్రసాద్, పసులేటి వెంకటేశ్ లు వినతి పత్రం అందజేశారు. 1998లో బెల్లంపల్లిలో మంజూరైన మెడికల్ కళాశాల, కొంతమంది నాయకుల, అధికారుల నిర్లక్ష్యం వల్ల అర్ధాంతరంగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. రూ.62 కోట్లతో 75% పనులు పూర్తయినప్పటికీ అర్ధాంతరంగా నిలిపివేయడం వల్ల నిధులు నిరుపయోగంగా మారాయని పేర్కొన్నారు. జాతీయ వైద్య కమిషన్ దేశవ్యాప్తంగా 72 మెడికల్ కళాశాలలను ప్రస్తావించిందని, ఇందులో తెలంగాణకు 8 కళాశాలు మంజూరయ్యాయని, ఈ కళాశాలల జాబితాలో బెల్లంపల్లి పేరును ప్రస్తావించి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోటి 4లక్షల రూపాయలతో పారిశుద్ధ్య వాహనాల ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే





**తొలి అక్షరం/గోదావరిఖని:నవంబర్ 16:** రామగుండం కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో నూతనంగా కొనుగోలు చేసిన పారిశుధ్య వాహనాలు, సామాగ్రిని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీలతో కలిసి ప్రారంభించారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేసేందుకు కోటి నాలుగు లక్షల రూపాయలు ఖర్చు చేసి 5 ట్రాలీలతో కూడిన ట్రాక్టర్లు, 8 ఇతర భారీ వాహనాలు, 70 త్రిబుల్ లిట్టర్ బిన్స్, 100 రెండు చక్రాల బారోలను ప్రారంభించుకున్నామని కలెక్టర్, ఎమ్మెల్యే తెలిపారు. కార్పొరేషన్ మేయర్ డాక్టర్ అనిల్ కుమార్, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పరేడ్ గ్రౌండ్ నందు 19న దివ్యాంగుల ఆట పోటీల నిర్వహణ: జిల్లా కలెక్టర్




**తొలి అక్షరం/పెద్దపల్లి:** సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని పరేడ్ గ్రౌండ్ నందు నవంబర్ 19న దివ్యాంగుల ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల దివ్యాంగులు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.అందులకు పరుగు పందెం ,షార్ట్ పుట్ , చెస్ పోటీలు, శారీరక వికలాంగులకు మూడు చక్రాల సైకిల్ తో పరుగు పందెం ,షాట్ పుట్, క్యారం బోర్డ్, మానసిక వికలాంగులకు, బదిరులకు పరుగు పందెం ,షాట్ పుట్, క్యారం బోర్డ్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.10 నుంచి 17 సంవత్సరాలలోపు వయసు గల దివ్యాంగులకు ఒక కేటగిరీలో, 18 నుంచి 54 సంవత్సరాలకు వయసు గల దివ్యాంగులకు మరో క్యాటగిరిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల దివ్యాంగులు నవంబర్ 19న ఉదయం 8 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం పరేడ్ గ్రౌండ్ నందు హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అధికార పార్టీ లీడర్లు VS ప్రతిపక్ష పార్టీ లీడర్లు వయా చెన్నారావుపేట ప్రాథమిక సహకార సంఘం

- అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీల లీడర్ల కీచులాట
- ఆందోళనలో సామాన్య రైతులు
- రైతులు రుణాలు పొందేది ఎప్పుడో..?
- ప్రాథమిక సహకార సంఘ రైతులు



**తొలిఅక్షరం/చెన్నారావుపేట,నవంబర్ 16:**చెన్నారావుపేట మండల కేంద్రంలోని సహకార సంఘంలో దాదాపు 5 వేలకు పైగా రైతులు రుణాలు మాఫీ అయిన రైతులకు మళ్లీ రుణాలు ఇచ్చి ప్రస్తుతం కొత్త రైతులకు రుణాలు ఇచ్చే విషయంలో సహకార సంఘంలో ఏం జరుగుతుందో ?అంతు పట్టని విషయంగా మారింది. గత కొంతకాలంగా కొత్త రైతులకు రుణాలు మంజూరు చేసే విషయంలో పాలక వర్గంలోని కొందరు డైరెక్టర్లు బి.ఆర్.ఎస్ అనుకూలంగా కొందరు డైరెక్టర్లు కాంగ్రెస్ కు అనుకూలంగా రైతులను వేరు చేస్తూ రుణాలు ఇస్తున్నట్లు సమాచారం జరుగుతుందనీ శనివారం నాడు ఉప్పరపల్లి గ్రామానికి చెందిన డైరెక్టర్ మరియు వైస్ చైర్మన్ చింత క్రింది వంశీ సహకార సంఘం పరిధిలో కొందరు రైతులను కూర్చోబెట్టుకొని మాట్లాడుతుండగా..కాంగ్రెస్ పార్టీకి చెందిన భూక్య సురేష్ చైర్మన్ ఛాంబర్ లోకి వచ్చి కొందరు రైతులతో మాట్లాడుతుండగా సహకార సంఘం పరిధిలో డైరెక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మాట్లాడగా దానికి సమాధానం చెబుతూ వైస్ చైర్మన్ మీరు ఎమ్మెల్యే పేరు చెప్పుకొని ఎమ్మెల్యేను బదనాం చేస్తున్నారని అనగా దానికి స్పందించిన సురేష్ ఎమ్మెల్యేని బదనాం చేస్తున్నాం అనడానికి నీవు ఎవ్వడివిరా!అంటూ వాదనకు దిగగా ఇరువర్గాలు మాటకు మాట అనుకుంటూ వాదనకు దిగారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ మమ్మల్ని ఎమ్మెల్యే పోయి ఇక్కడ విషయాన్ని గమనించమని చెప్తేనే వచ్చామని దానికి కొందరు డైరెక్టర్లు ఓర్వలేకపోతున్నారని వైస్ చైర్మన్ తో వాదనకు దిగగా పార్టీ నాయకులయితే నాయకుల్లాగా వ్యవహరించాలి కానీ రౌడి లాగా వ్యవహరించవద్దని వైస్ చైర్మన్ అన్నాడని కాంగ్రెస్ వర్గీయులు వాదనకు దిగుతూ ఉండగా అక్కడే ఉన్న కొందరు బి ఆర్ ఎస్ కార్యకర్తలు కూడా వాదనకు దిగారు.ఈ విషయం చిలికి చిలికి గాలి వానల తయారై పెద్ద గొడవ లాగా తయారయ్యే అవకాశం ఉన్నదని కొందరు రైతులు నర్సంపేట ఏసీపి కి ఫోన్ చేయగా చెన్నారావుపేట ఏఎస్ఐ లక్ష్మణ మూర్తి హెడ్ కానిస్టేబుల్ ఇస్తార్ లు రాగా గొడవ సద్దు మనగక పోవడంతో నెక్కొండ ఎస్సై మరియు నర్సంపేట సీఐలు వచ్చి టిఆర్ఎస్,కాంగ్రెస్ కార్యకర్తలను నాయకులను పిలిచి మాట్లాడి రైతులందరిని పంపించి వేయడం జరిగింది.అనంతరం చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గం సమావేశం జరిగింది.రైతు రుణాలు సోమవారం నుండి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# 21న తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు

**- ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరణ**





**తొలిఅక్షరం/హనుమకొండ, నవంబర్ 16:** వరంగల్ అర్బన్ జిల్లా ముదిరాజ్ మాహాసభ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఐయ్య స్వామి ముదిరాజ్, పులి రజినికాంత్ ముదిరాజ్ అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 21 వ తేదిన నిర్వహించే తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించినట్లు సంఘ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం రోజున స్థానిక హంటర్ రోడ్డు లోని తెలంగాణ ముదిరాజ్ మమాసభ కార్యలయం నందు ఉదయం 10.00 గంటలకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు %ు% శాసనమండి డిప్యూటీ చైర్మన్ డా? బండా కొండపల్లి ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం యొక్క వాల్ పోస్టర్లు కరపత్రాలను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ హజరైనారు. కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ.. కామారెడ్డి బిసి డిక్లరేషన్లో మొదటి అంశం అయిన బిసి రిజర్వేషన్ అంశానికి చర్యలు చేపట్టి కులగణ సంపూర్ణంగా పూర్తిచేసి బిసిల రిజర్వేషన్లలో ముదిరాజుల జనాభాకు తగట్లు వాటా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మొట్టమొదటిసారి ముదిరాజులే మత్స్యకారులు అనే నినాదంతో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం నవంబర్ 21, 2014న ఆవిర్భవించిన సంఘమే తెలంగాణ ముదిరాజ్ మహాసభ అని తెలిపారు. గత 28 సంవత్సరాలకు భిన్నంగా 10 సంవత్సరాల ప్రయాణంలో సాధించినవి ముదిరాజుల జెండాను బలంగా ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్లను బిసిలకు కల్పించాలని కోరారు. అభయహస్తం లో పేర్కొన్న హమీ ప్రకారము జి.వో. 15 తేది 19-02-2009 ముదిజాజ్/ముత్తరాసి/ తెనుగోళ్లు బి.సి. "డి" నుండి బి.సి. "ఏ" పునరుద్ధరణ చేసి తక్షణమే దానిని బి.సి. "ఏ"లో చేర్చడం జరగాలి. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం SLC 11/10/2022 ఈ సమస్యను రాష్ట్ర కమీషన్ ద్వారా పరిష్కరించడానికి ఆదేశాలు జారీ చేసినందున తెలంగాణ బిసి కమిషన్ తగిన ఆదేశాలు జారీ చేసి పై హమీ అమలు చేయవలసిందిగా కోరారు. ముదిరాజుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో-ఆపరేటీవ్ సోసైటీస్ కార్పోరేషన్ లిమిటెడ్ ను ఏర్పాటు చేస్తూ ప్రకటించినందున ప్రభుత్వాని ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి ధన్యవాదలములు తెలుపుతూ దానికి రూ. 50కోట్లు మాత్రమే కేటాయించారని, మా సంఖ్య పరంగా కూడా అలోచించి రూ. 1000 కోట్ల నిధులు కేటాయించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని తెలపారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముదిరాజులు మన డిమాండ్లు నెరవేరడానికి ప్రభుత్వానికి తెలియచేసే విధంగా నవంబర్ 21 ప్రతి గ్రామంలో, పట్టణంలో, జిల్లా కేంద్రాలలో ముదిరాజ్ జెండా ఎగరవేయాలని, ర్యాలీలు సంబరాలతో తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని అందరూ పాల్గొని ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు హన్మకొండ జిల్లా బండి సారంగపాణి ముదిరాజ్, భూపాల్పల్లి జిల్లా జోరుక సదయ్య ముదిరాజ్, జనగాం జిల్లా నీల గట్టయ్య ముదిరాజ్, మత్స్యపారిశ్రామిక సహాకార సంఘం ఛీఫ్ ప్రమోటర్లు హన్మకొండ జిల్లా శ్రీ బుస్సా మల్లేశం ముదిరాజ్, వరంగల్ జిల్లా చొప్పరి సోమయ్య ముదిరాజ్, జనగాం జిల్లా నీలరాజు ముదిరాజు, ఎన్.ఆర్.ఐ. విభాగం కన్వీనర్ శానబోయిన రాజ్కుమార్ ముదిరాజ్, అర్బన్ జిల్లా యూత్ అధ్యక్షులు శ్రీ దువ్వ నవీన్ మదిరాజ్, వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు శ్రీ పోలు అమర్చంద్ ముదిరాజ్, రిటైడ్ ముదిరాజ్ మహాసభ ఎంప్లైయిస్ కన్వీనర్ శ్రీ పులి ప్రభాకర్ ముదిరాజ్, కోరబోయిన రవి, దువ్వ కనుకరాజ్, చుంచు రఘురామ్, పుట్ట మహేందర్. దువ్వ నరేష్, ముదిరాజ్ మహాసభ మహిళా నాయకురాలు శ్రీమతి గోనెల అనురాద, మట్టిపెల్లి నర్సింగ్, మట్టిపెల్లి నట్లేజ్, శంకర్, సాదినేని సుధాకర్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను దిగ్విజయం చేయాలి

**• సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**







**తొలిఅక్షరం/హనుమకొండ, నవంబర్ 16:** ఈ నెల 19 వ తేదిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటన నేపథ్యంలో నయీమ్ నగర్ లోని ఫుడ్ అండ్ ఫైర్ సెమినార్ హాల్ లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష సమావేశంలో టీ. పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షులు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. మహిళల సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపడుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 19న కాలోజీ కళాక్షేత్రం ప్రారంభించడంతోపాటు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పటై ఏడాది పూర్తి కావస్తున్న నేపథ్యంలో ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా ముఖ్యంగా మహిళ స్వయం సహాయక బృందాలు జిల్లా సమైక్య సభ్యులు గ్రామ సమైక్య సభ్యులకు వివిధ శాఖల వారీగా ఈ సందర్భంగా ఆస్తులను పంపిణీ చేయనున్న సందర్భంగా ముఖ్యమంత్రి కి ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్ల కలగా మిగిలిన వరంగల్ జిల్లా అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో సహాకారం కానందుని స్పష్టం చేసారు. 19న వరంగల్ లో జరగను న్న ముఖ్యమంత్రి పర్యటన, ప్రజా పాలన విజయోత్సవ సభకు పెద్ద ఎత్తున ప్రజల తరలివచ్చి దిగ్విజయం చేయాలని ఎంపీ పిలుపునిచ్చారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన చైర్మెన్ చంద్ర రెడ్డి



**తొలిఅక్షరం/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,నవంబర్ 16:**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 3 వ వార్డ్ సుచిత్ర కాలనీ లో మున్సిపల్ సాధారణ నిధులు రూ.1,50 000 లక్షలతో చేపట్టుతున్న సి సి రోడ్డు నిర్మాణానికి చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి శంకుస్థాపన చేశారు, వైస్ ఛైర్మెన్ బండారి మల్లేశ్ యాదవ్, స్థానిక కౌన్సిలర్ గోక కళావతి యాదగిరి, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మినరసింహస్వామి దర్శనాలకు సుడా చైర్మన్ వారి కుటుంబ సభ్యులు...




**తొలిఅక్షరం/కరీంనగర్, నవంబర్ 15 :** జగిత్యాల జిల్లా ధర్మపురి క్షేత్రంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి. ఆలయ అర్చకులు సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి కి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.ఆలయ ఆస్థాన పండితులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## కేఫ్ ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లీ...



**తొలిఅక్షరం/తిమ్మాపూర్, నవంబర్ 16 :** తిమ్మాపూర్ మండలం సుభాష్ నగర్ గ్రామంలో నూతనంగా నెలకొల్పిన హంగర్ బన్ కేఫ్ ను మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం ప్రారంభించారు.కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జీ పురమల్ల శ్రీనివాస్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు డి.శ్రీనివాసరావు, గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, మాచర్ల అంజయ్య, కవ్వంపల్లి యువసేన జిల్లా అధ్యక్షుడు నోముల అనిల్ కుమార్ , ఎస్ శ్రీనివాస్ రావు, కేఫ్ యజమాని కనుకుంట మణితేజా తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలను పరిశీలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**తొలిఅక్షరం/గంగాధర,నవంబర్ 16:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని ఈరోజు మధురానగర్ గ్రామంలోని 5 వార్డు లో డ్రైనేజి వ్యవస్థను పరిశీలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వెంటనే ఇట్టి సమస్యను పరిష్కరించాలని పంచాయతీరాజ్ DEకి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గంగాధర సింగిల్విండో వైస్ చైర్మన్ వేముల.భాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంచాల.చందు, ధాతు.అంజి, ఒడ్నాల.వంశీ, ఆముదాల.బిట్టు, గంగాధర.శ్రీకాంత్ కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

